ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.06-07-2025 సమయం 19.05 గంటలు

**ముఖ్యాంశాలు**

1. బ్రెజిల్ లోని రియో డి జనీరోలో ఈ రాత్రి ప్రారంభమయ్యే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు.
2. దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా అన్నారు.
3. అమెరికాలో కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ ప్రకటించారు.
4. గాజాలో కాల్పుల విరమణకు చర్చల కోసం ఖతార్ కు ఒక బృందాన్ని పంపుతున్నట్లు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజామిన్ నెతన్యాహు ప్రకటించారు.

................................................

**KAILASH MANSAROVAR YATRA**

కైలాస మానసరోవర్ యాత్రికుల రెండవ బ్యాచ్ కైలాష్ ,మానసరోవర్ పవిత్ర యాత్రను పూర్తి చేసుకుని ఈరోజు గ్యాంగ్‌టక్‌కు తిరిగి వెళ్ళింది. 47 మంది యాత్రికులతో కూడిన రెండవ బ్యాచ్ గత నెల 25న నాథులా సరిహద్దు దాటి తీర్థయాత్రకు తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. సజావుగా ఏర్పాట్లు, ఆతిథ్యం ఇచ్చినందుకు యాత్రికులు సిక్కిం ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

NSD

**DAY TEXAS-FLOODS**

అమెరికాలోని టెక్సాస్‌లో ఆకస్మిక వరదల కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 51 కి చేరుకుంది. వీరిలో 15 మంది పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనలో గ్రాడాలూప్ నది పక్కన ఉన్న వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న 27 మంది బాలికలు గల్లంతయ్యారు. అధికారులు భారీ స్థాయిలో సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ వరదల్లో ఇప్పటివరకు దాదాపు 850 మందిని రక్షించారు.

NSD

**PM-ASADHI EKADASHI**

ఈరోజు ఆషాడ ఏకాదశి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక రోజున దైవానికి అందరం పూజలు చేస్తూ ఆశీస్సులు పొందుతామని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. భగవంతుడు సమాజాన్ని ఆనందం, సమృద్ధి వైపు నడిపిస్తారని ఆకాంక్షించారు. దేశంలోని ప్రతి ఒక్కరూ పేదలకు, అనగారిన వర్గాల ప్రజలకు సహాయం చేస్తారని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**PM-ASHURA**

ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో మొహరంను పాటిస్తున్నారు. ధర్మం, న్యాయం, సత్యాన్ని కాపాడేందుకు కర్బాలలో మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలకు గుర్తుగా ఈ మొహరంను పాటిస్తారు. ఈ సందర్భంగా అనేక మతపరమైన సమావేశంలో ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈ మేరకు అధికారులు విస్తృతమైన భద్రత ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

NSD

**PM-SHYAMA PRASAD**

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులు అర్పించారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు ముఖర్జీ తన జీవితాన్ని త్యాగం చేశారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు.

NSD

**DAY PM-DALAI LAMA**

టిబెట్ కు చెందిన ఆధ్యాత్మిక గురువు దలైలామా 90 పుట్టినరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు 140 కోట్ల భారతీయుల తరఫున సామాజిక మాధ్యమ పోస్టులో శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధానమంత్రి.... ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా చిహ్నమని మోదీ అభివర్ణించారు.

NSD

**EVE CRICKET-IND ENG**

బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ రెండవ టెస్టులో ఐదో రోజు రెండవ ఇన్నింగ్స్ ఆడుతున్న ఆతిథ్య జట్టు కడపటి వార్తలు అందే సమయానికి 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఈ టెస్టులో భారతదేశం ఆధిపత్య స్థానానికి చేరుకుంది.

NSD

**RAJNATH SINGH-CONTROLLERS' CONFERENCE**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపు న్యూఢిల్లీలో రక్షణ శాఖ ఆడిట్ కంట్రోలర్ల సదస్సును ప్రారంభిస్తారు. ఈ సమావేశం మూడు రోజుల పాటు జరుగుతుంది. రక్షణ శాఖ అకౌంట్స్ విభాగం నిర్వహించే ఈ సదస్సులో బడ్జెట్ ,అకౌంట్స్ సంస్కరణ, అంతర్గత ఆడిట్ పునర్నిర్మాణం, సహకార పరిశోధన, సామర్థ్య నిర్మాణం వంటి రంగాలకు సంబంధించి ఎనిమిది సమావేశాలు ఈ కార్యక్రమంలో ఉంటాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

సైనిక దళాల ప్రధాన అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, రక్షణ సేవల ఆర్థిక సలహాదారు ఎస్.జి. దస్తీదార్, రక్షణ శాఖ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ డాక్టర్ మయాంక్ శర్మ రేపు ప్రారంభ సమావేశంలో పాల్గొంటారు.

NSD

**GUJARAT - AMIT SHAH**

దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా అన్నారు. సహకార మంత్రిత్వ శాఖ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గుజరాత్‌లోని ఆనంద్‌లో అమూల్, **NDDB**లకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ విషయం చెప్పారు. రెండు లక్షల కొత్త ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, సహకారితా విశ్వవిద్యాలయం, ఆహార ధాన్యాల ఉత్పత్తి ,అమ్మకాలకు సంబంధించిన మూడు సహకార సంఘాలు ,పాడి పరిశ్రమకు సంబంధించిన మూడు సహకార సంఘాలు కలిసి దేశ సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు.  డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా అమిత్ షా నివాళులు అర్పించారు. ముఖర్జీ వల్లే కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉందని అన్నారు.

**బైట్ ..........**

NSD

**MUSK - AMERICAN PARTY**

సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ అమెరికాలో అమెరికా పార్టీ అనే కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. రిపబ్లికన్లు, డెమొక్రాట్ల రెండు పార్టీల వ్యవస్థను సవాలు చేసే లక్ష్యంతో. మస్క్ నిన్న తన సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ లో ఈ ప్రకటన చేశారు. రెండు ప్రధాన పార్టీల కారణంగా ప్రభుత్వ వ్యయం అదుపులకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. రెండు ప్రధాన రాజకీయ పక్షాలు అవినీతి మయమయ్యాయని ఆయన ఆరోపించారు.

NSD

**REV GAZA TALKS**

గాజాలో కాల్పుల విరమణకు చర్చల కోసం ఖతార్‌కు చర్చల బృందాన్ని ఈరోజు పంపుతున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. దాదాపు 21 నెలల పాటు సాగిన సంఘర్షణను ముగించడానికి దౌత్య ప్రయత్నాలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే ఖతార్ మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందానికి హమాస్ సూచించిన మార్పులు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ హమాస్ ప్రతిపాదించిన తాజా కాల్పుల విరమణ ప్రతిపాదనను నెతన్యాహు గట్టిగా తిరస్కరించారు.
ఇది ఇలా ఉండగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి రేపు వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్ తో సమావేశమవుతారు. గాజా కాల్పుల విరమణ వారి చర్చలలో కీలక అంశంగా మారే అవకాశం ఉంది.

NSD

**PM - BRICS SUMMIT**

సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ఈ రాత్రి రియో డి జనీరోలో ప్రారంభమయ్యే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. భారత్ తో పాటు బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణ ఆఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న బ్రిక్స్ 17వ శిఖరాగ్ర సమావేశం ప్రపంచ పాలన సంస్కరణలు, వాతావరణ మార్పు సవాళ్లు, కృత్రిమ మేధస్సు వంటి అంశాలను చర్చిస్తుంది. ఆరోగ్యం, ప్రపంచ సమస్యల పరిష్కారానికి కృత్రిమ మేధస్సు ఉపయోగం, వాతావరణ మార్పు సవాళ్లను ఎదుర్కోవడానికి ఆర్థిక అవసరాలను తీర్చడానికి బహుళపక్ష బ్యాంకుల సంస్కరణలు, సమతుల్య, సమగ్ర ప్రపంచ పాలనను పెంపొందించడం వంటి రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై ఒక చట్టాన్ని రూపొందించాలని ఇది కోరుకుంటోంది. ఈ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి ఇతర నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించే అవకాశం ఉంది. రెండు రోజుల శిఖరాగ్ర సమావేశం తర్వాత బ్రెజిలియాకు మోదీ ద్వైపాక్షిక పర్యటన జరుగుతుంది. దాదాపు ఆరు

దశాబ్దాల తర్వాత భారత ప్రధానమంత్రి చేసే మొదటి పర్యటన ఇది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింతగా పెంచుకోవడంపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో ఆయన సమావేశాలు నిర్వహిస్తారు.

NSD

**REV. NADDA - APPOINTMENT LETTERS**

భారతదేశ ఆరోగ్య విధానం నేడు వ్యాధి వచ్చిన అనంతరం చికిత్స చేసే దశ నుండి ముందస్తు నివారణ చర్యలు తీసుకునే స్థాయికి మారిందని కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాతో కలిసి దేశ రాజధానిలో **1200** మందికి పైగా నర్సింగ్ అధికారులకు మంత్రి ఈరోజు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేశ ఆరోగ్య వ్యవస్థ అందరినీ కలుపుకుని పోతోందని మంత్రి పేర్కొన్నారు. చికిత్సపై మాత్రమే కాకుండా పునరావాసంపై కూడా ఆరోగ్య వ్యవస్థ దృష్టి సారించిందని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది మార్చిలో నిధులు ముగిసేలోపు లక్ష్యాన్ని చేరుకోవడానికి దేశ రాజధానిలో ప్రతి నెలా **100** ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా చెప్పారు. ఢిల్లీ ప్రభుత్వం ఇప్పటికే **100** కేంద్రాలను సిద్ధం చేసిందని, వీటిలో **60** కి పైగా ఈ నెలలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**బైట్ ............**

NSD

**SANJIO : ABHISHEK EP-I 06.07.2025**
**KAILASH MANSAROVAR YATRA**

The second batch of Kailash Manasarovar Yatris today returned to Gangtok after completing their sacred pilgrimage to Mount Kailash and Manasarovar. The second batch consisting 47 Yatris had begun their journey to the pilgrimage crossing Nathu La border on 25th last month. The yatris expressed their heartfelt thanks and gratitude to Sikkim Government for seamless arrangements and hospitality.

The historic Kailah Mansarovar Yatra kicked off from 20th last month from Nathu La, where Governor of Sikkim Om Prakash Mathur met the first batch of 36 Yatris and flagged-off the Yatra. **<<<>>>**

**MANAS & MAINAK/GANGTOK/ MAIL 1617**

**SANJIO EP-II 06.07.2025**

**EVE CRICKET-IND ENG**

**In Cricket, India has surged into a commanding position in the second Test of the Anderson-Tendulkar Trophy at Edgbaston, Birmingham. The Day 5 match scheduled to resume at 3:30 PM Indian Standard Time has been delayed due to rain. As play resumes, England trails by a massive 536 runs as the hosts ended Day 4 on 72 for 3.**

Earlier on Day 4, Indian skipper Shubhman Gill delivered one of the greatest individual performances in Test history. Gill amassed 430 runs across both innings, 269 in the first and 161 in the second. Gill logged the second-highest aggregate in a Test match, behind only Graham Gooch's 456 against India in 1990 at Lord's. India set a mammoth lead of 608 runs before declaring the second inning. This left England facing the second-highest fourth-innings target ever set against them in Test history.

<><><> **CB/SUDHIR/JIGYASA/1609**

**SANJIO EP-I 06.07.2025**

**RAJNATH SINGH-CONTROLLERS' CONFERENCE**

Defence Minister Rajnath Singh is scheduled to inaugurate the Controllers' Conference 2025 in New Delhi tomorrow. The three-day conference is being hosted by the Defence Accounts Department (DAD). The Ministry of Defence, in a statement, said that the event will feature eight high-level business sessions, covering areas such as budget and accounts reform, internal audit restructuring, collaborative research, pricing innovation, and capacity building. It added that these sessions will explore the evolving role of Integrated Financial Advisors in balancing fiscal prudence with strategic support for a competitive and self-reliant defence industry. Leadership from DAD, civil services, academia, think tanks, and stakeholders across the defence and finance sectors will join the conference. The theme for this year's conference is 'Transforming Financial Advice, Payment, Audit, and Accounting through Defence Finance and Economics.' Chief of Defence Staff General Anil Chauhan, the three service chiefs, Defence Secretary Rajesh Kumar Singh, Financial Adviser of Defence Services S. G. Dastidar,

and Controller General of Defence Accounts Dr. Mayank Sharma are also scheduled to attend the inaugural session tomorrow.

**<><><> PRIYA/ 1534**

**SINGHAL : PAWAN EP-I 06.07.2025**

**GUJARAT - AMIT SHAH**

Union Minister for Cooperation Amit Shah has said that cooperative societies have an important contribution in the economic development of the country. Mr. Shah said this while inaugurating various development works of Amul and NDDB in Anand, Gujarat on the occasion of completion of four years of the Ministry of Cooperation.

**(S/B- AMIT SHAH - UNION MINISTER FOR COOPERATION)**

He added that two lakh new PACs, Sahkarita University, three cooperative societies related to the production and sale of food grains and three cooperative societies related to dairy, together will further strengthen the cooperative movement of the country.

Mr. Shah paid tributes to Dr Shyama Prasad Mookherjee on his birth anniversary, and said that without him, Kashmir would not have been an integral part of India.

**(S/B- AMIT SHAH - UNION MINISTER FOR COOPERATION)**

<><><>

**MAYUR SOLANKI/AHMEDABAD/MAIL/1422 HRS**

**SINGHAL DP-II 06.07.2025**

**MUSK - AMERICAN PARTY**

Billionaire entrepreneur Elon Musk has announced the launch of a new political party in the United States called the America Party, aiming to challenge the two-party system dominated by Republicans and Democrats. Musk made the announcement yesterday on his social media platform X, accusing both major parties of unchecked government spending and corruption, and claiming that the US no longer functions as a democracy but as a unified political machine driven by waste and self-interest. The move follows a dramatic fallout between Musk and former ally US President Donald Trump.

Although Musk was born outside the US and is ineligible to run for president, he has not disclosed who will lead the new party. It remains unclear whether the America Party has been formally registered with US election authorities.

**<><><>SUDHIR/NET/1135 HRS**

**SINGHAL DP-II 06.07.2025**

**GAZA TALKS**

Israeli Prime Minister Benjamin Netanyahu has announced the dispatch of a negotiating team to Qatar today for talks aimed at reaching a truce in Gaza. The move comes amid renewed diplomatic efforts to end the nearly 21-month-long conflict. However, Netanyahu firmly rejected the latest ceasefire proposal put forward by Hamas, describing the group's suggested changes to a Qatari-mediated deal as unacceptable. Meanwhile, Israeli Prime Minister is expected to meet Trump in Washington tomorrow, where the Gaza truce will likely be a key focus of their discussions.

**<><><>SUDHIR/NET/1300 HRS**

**SINGHAL DP-II 06.07.2025**

**REV. DAY TEXAS-FLOODS**

In United States, the number of victims in a devastating flash flood in Central Texas has reached at least 51 so far, including 15 children, and left 27 girls missing from a summer camp along the Guadalupe River, as rescue efforts continue amid fears of more rain in the region. The floods, triggered by up to 15 inches of torrential rain over a few hours, caused the Guadalupe River to rise more than 30 feet within just three hours, overwhelming communities, sweeping away vehicles, and inundating campsites. The disaster is being described as one of the worst flash floods in Texas history.

Emergency services have rescued over 850 people, many of whom were found clinging to trees, rooftops, or swept downstream. Texas Governor Greg Abbott said he has signed an expanded disaster declaration to boost search efforts.

**<><><>SUDHIR/NET/1324 HRS**

**SINGHAL DP-II 06.07.2025**

**REV GAZA TALKS**

Israeli Prime Minister Benjamin Netanyahu has announced the dispatch of a negotiating team to Qatar today for talks aimed at reaching a truce in Gaza. The move comes amid renewed diplomatic efforts to end the nearly 21-month-long conflict. However, Netanyahu firmly rejected the latest ceasefire proposal put forward by Hamas, describing the group's suggested changes to a Qatari-mediated deal as unacceptable.

Meanwhile, Israeli Prime Minister is expected to meet **President Trump** in Washington tomorrow, where the Gaza truce will likely be a key focus of their discussions.

**<><><>CB/1332 HRS**

**SINGHAL : PAWAN DP-II 06.07.2025**
**PM - BRICS SUMMIT (TAKE SUITABLY)**

Prime Minister Narendra Modi will participate in the BRICS Summit in Rio de Janeiro that begins tonight to enhance cooperation among the member countries.

The 17th edition of BRICS summit will take up issues of global governance reforms, climate change challenges, Artificial Intelligence among other things.

It wants to form a framework to collaborate on expanding cooperation in the areas of health, ethical use of Artificial Intelligence to solve global problems, reform multilateral banks to meet the financial needs of meeting the challenge of climate change and also want to foster a balanced and inclusive global governance.

During the Summit the Prime Minister is also likely to hold bilateral meetings with other leaders on the sidelines. After the two days Summit, a bilateral visit to Brasilia will follow -- the first by an Indian Prime Minister in nearly six decades. He will hold meetings with Brazilian President Luiz Inacio Lula da Silva on deepening strategic ties between the two nations.

**<><><>SUDHINDRA /RIO DE JANEIRO BRAZIL/MAIL/1333 HRS**

**SINGHAL DP-I 06.07.2025**

**REV. NADDA - APPOINTMENT LETTERS**

Union Health Minister Jagat Prakash Nadda today distributed appointment letters to over 1200 nursing officers in the National Capital, along with Delhi Chief Minister Rekha Gupta. Addressing the event, Mr Nadda said that India’s health policy today has moved on from curative treatment to preventive treatment. He remarked that health set-up of the nation today has become inclusive, focusing not just on treatment but also on rehabilitation.

**[ SB - Nadda 1 / mail ]**

Mr Nadda pointed out that despite being allotted 1750 crore rupees 4 years ago, under the PM Ayushman Bharat Health Infrastructure Mission, the previous Delhi government failed to utilize a single penny. He expressed confidence that the current Rekha Gupta led government will successfully utilize the allotted fund to set up over 1100 Ayushman Arogya Mandirs, before it gets expired in March next year. The Minister said that the Arogya Mandirs made from these funds will help boost the help infrastructure of the city with free screenings to be provided to adults over the age of 30 soon. Mr Nadda said that this will support in the fight against Cancer, Diabetes and Hypertension.

**[ SB - Nadda 2 / mail ]**

**Delhi Chief Minister said that 100 Arogya Mandirs will be launched every month in the national capital to meet its target before March next year when the funds expire. She mentioned that the Delhi government has already prepared 100 such institutions at the moment and over 60 of these will inaugurated this month. She highlighted that these Arogya Mandirs have become a one-stop solution for primary healthcare in the city.**

Mr Nadda and Chief Minister Rekha Gupta also flagged off the Ayushman Bharat Registration Vans. These vans will provide registration for the Ayushman Bharat at the doorsteps of residents of the national capital.

**<><>ADARSH/1346**